జొన్నల కొనుగోలు కేంద్రం పరిశీలన

తాంసి, మే 23 : మండల కేంద్రంలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీన్ రెడ్డి సందర్శించారు. గురువారం జొన్నల కొనుగోలు వివరాలను రైతులను అడిగి తెలుసుకొని డీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జొన్నల కొనుగోలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో కేశవ్, సిద్ధార్థ్ రెడ్డి, మండల రైతులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు కుట్టు కేంద్రం ప్రారంభం

మాట్లాడుతున్న డీఆర్‌డీవో విజయలక్ష్మి

లోకేశ్వరం, మే, 23: మండల కేంద్రంలో గురువారం ఏకరూప దుస్తులు కుట్టు కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కొత్తపల్లి విజయలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్కూలు పిల్లల ఏకరూప దుస్తులు కుట్టడం సంఘం సభ్యులకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని, సకాలంలో కుట్టి స్కూల్ పిల్లలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో, ఈజీఎస్ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్‌లు, సీసీలు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్రయింట్ శ్రీ దేశోడ్డే శ్రీనివాస్ తండ్రి దేశోడ్డే సాయినాథ్ ఇ.నెం.1-35/1, తానూర్(గ్రా), తానూర్(మం), జిల్లా నిర్మల్ తన ఆస్తిపై రుణం నిమిత్తం (ఫ్రైంసా పట్టణంలో గల సర్వే నెం.223/ఆ లో గల ప్లాటు నెం.80, విస్తీర్ణం 222.22 చ.గజములు (185.87 చ.మీటర్లు) గలది) ICICI Bank బ్రాంచ్ ఫ్రైంసా గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ ఇట్టి ప్రాపర్టీని (ఫ్రైంసా పట్టణంలో గల సర్వే నెం. 223/ఆ లో గల ప్లాటు నెం.80, విస్తీర్ణం 222.22 చ.గజములు (185.87 చ.మీటర్లు) దేశోడ్డే శ్రీనివాస్ గారు వంగల గోపాల స్వామి తండ్రి నారాయణ నివాసం ఫ్రైంసా గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబరు 60/2023 తేది. 07-01-2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి దస్తావేజు యొక్క ఒరిజనల్ లింక దస్తావేజు రిజిస్టర్ విక్రయ దస్తావేజు నంబర్ 2044/2005 ఎక్కడో పోయినట్లుగా, వాటి ఆచూకీ లభ్యం కానట్లుగా దేశోడ్డే శ్రీనివాస్ గారు తెలిపినారు కావున ఇట్టి దస్తావేజుపై గాని పైన పేర్కొన్న ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు రుణం (లోను) మంజూరు విషయంలో ICICI Bank బ్రాంచ్ ఫ్రైంసా వారు ప్రొసిడ్ కాగలరు.

సం/– ఆర్.జగదీశ్వరావు, న్యాయవాది
సుభాష్‌నగర్,నిజామాబాద్–503002
తెలంగాణ రాష్ట్రం, మొబైల్ నెం.9848094409

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt. Guddeti Sujatha W/o Ravi, Occ: household, R/o H.no. 1-62, Penchikal pad village, R/M Kuntala, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no. 16/1 in Sy.no. 159/इ1 & 159/इ1, admeasuring 717.5 Sq. feet = 79.72 Sq. yards situated at Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: plot no. 17/1, West: 20' wide road, North: others plots, South: plot no. 16. At present **Smt. Guddeti Sujatha W/o Ravi** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

నకిలీ విత్తనాలు అమ్మొద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- వ్యవసాయాధికారులు
- పలు చోట్ల విత్తన దుకాణాల యజమానులతో సమావేశం

ఎదులాపురం, మే 23 : మార్కెట్‌లో ఆదివాసీలను అమాయకులను చేసి నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మార్కెట్‌లో విత్తనాల కొరత తెస్తు బ్లాక్‌లో మహారాష్ట్రలో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు.

నకిలీ విత్తనాల దందాను అరికట్టాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా ఆదివాసీలు నివసించే ప్రాంతా ల్లో విక్రయిస్తున్న పత్తి విత్తనాల దందాను అరికట్టాలని కుంరం సూరు యువసేన జిల్లా అధ్యక్షుడు కుమ్రరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కొలం హక్కుల పోరాట సమితి డివిజన్ అధ్యక్షుడు టేకం గణేష్, టెకంబీము, టెకం వినయ్, కొడప విజయ్, దిలీప్ ,తుకారం తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ సాగు రైతు సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

ఖరీఫ్‌సాగు సీజన్ వర్షాలు సకాలంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని ఈ సమయంలో రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు జగన్‌సింగ్ అన్నారు. సబ్సిడీపై వ్యవయసా పరికరాలు అందించాలని, సీజన్‌లో కనీస మద్దతు ధరలు ప్రకటించాలన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

నేరడిగొండ, మే 23 : వ్యాపారులు విత్తన దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ శ్రీధర్‌స్వామి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఏఓ భాస్కర్, హెడ్‌కానిస్టేబుల్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

ఉట్నూర్ రూరల్, మే 23 : విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో మహేష్ అన్నారు. మండలంలోని సాలేవాడ(బీ) గ్రామంలో సాగుకు సన్నద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి పొందిన విత్తన డీలర్‌షీప్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన తరువాత రశీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరప నాగోరావు, ఆడ భగవంత్‌రావు, సోయం తెలంగరావు, నందనవారే అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, మే 23 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి జాదవ్ కైలాస్ హెచ్చరించారు.

నేరడిగొండలో తనిఖీలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ టీం

ఇచ్చోడ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న ఏఈ, సీఐ, అధికారులు

మండల కేంద్రం లోని రైతు వేదికలో ఫర్టిలైజర్ దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలన్నారు. మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. కార్యక్రమం లో సీఐ భీమన్న, తహసీల్దార్ తుకారాం, ఎస్సై నరేష్, ఏఈవోలు సాయిరాం, అనుదీప్, దీపక్, ప్రవీణ్, ఉదయ్‌కిరణ్, ఉన్నారు.

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్ మే 23 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శంకర్ అన్నారు. మండల వ్యవ సాయాధికారి ప్రమెద్‌రెడ్డి, ఎస్ఐ నరేష్‌తో మండల కేంద్రంలోని ఫర్టిలై జర్‌సీడ్స్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్‌రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయవిస్తారణధికారులు భోజన్న, రాము, కృష్ణపాల్, ఫర్టీలైజర్ దుకాణదారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను అందించాలి

జైనథ్, మే 23 : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని తహసీల్దార్ శ్యాంసుందర్ అన్నారు. మండలకేంద్రంలో రైతు వేదికలో విత్తన డీలర్లతో కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమా వేశంలో ఎస్ఐ పురుషోత్తం, ఏవో వివేక్, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

బేలలో..

జైనథ్(బేల), మే 23 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్య లు తప్పవని మండల వ్యవసాయాధికారి విశ్వమిత్ర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టాస్క్ ఫోర్స్ బృందం విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సవాయిసింగ్, ఎస్ఐ రాధిక, ఏఈవో పాల్గొన్నారు.

ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలు విక్రయించాలి

ఇంద్రవెల్లి, మే 23 : ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రెవెన్యూశాఖ, వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని విత్తనాల వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు ఎరువులు విక్రయించాలన్నారు. రైతులను మోసం చేసిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ఐ దుబ్బాక సునీల్, ఏవో రాథోడ్ గణేష్, ఏఈవో వీరా పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే కేసులు

ఇంద్రవెల్లి, మే 23 : ఏజెన్సీలో ఆమాయక ఆదివాసీ గిరిజన రైతులను ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దుబ్బాక సునీల్ వ్యాపార స్తులను హెచ్చరించారు. గురువారం మండలకేంద్రంలోని విత్తనాల, ఎరువుల దుకాణాలను ఎస్ఐ డీ సునీల్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి రాథోడ్ గణేష్‌తో కలిసి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వీరా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాంసిలో..

తాంసి, మే 23 : రైతులకు నకిలీ, లూజ్, గుర్తింపు పొందని పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని మండల వ్యవసాయ అధికారి రవీందర్ అన్నారు. మండలకేంద్రంలో రైతులకు విత్తనాల సేకరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై శివరాం, తహసీల్దార్ లక్ష్మి, ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల, మే, 23: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని టెక్నికల్ ఏడీఏ విద్యాసాగర్ అన్నారు. ఫ్రైంసా ఏడీఏ వీణతో కలిసి ఆయన మండలంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. పత్తి విత్తనాలు తీసుకుంటున్న రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని డీలర్లకు సూచించారు. విత్తనాలు లూజ్‌గా, హెచ్‌టీ కాటన్ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వెంట కుంటాల ఏవో సోమలింగా రెడ్డి ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఫ్రైంసా, మే, 23 : రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని జేడీఏ అంజి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో పలువురు విత్తనాల దుకాణాల యజమానుల తో సమావేశం నిర్వహించారు. విత్తనాలు కొనే సమయంలో రైతులు డీలర్ వద్ద ఖచ్చితంగా బిల్లు అడిగి తీసుకోవాలని, బిల్లులేని విత్తనాలు తీసు కోవద్దన్నారు. ఇందులో పట్టణ సీఐ రాజారెడ్డి, ఏడీఏ వీణ, తదితరులు ఉన్నారు.

ఉట్నూర్ : విత్తనాలు, రికార్డును పరిశీలిస్తున్న ఎస్ఐ దుబ్బా క సునీల్

బజార్‌హత్నూర్ : ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీచేస్తున్న తహసీల్దార్, వ్యవసాయధికారి, పోలీసులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% పరిగణలోకి

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా పెద్ద దేవుడి ఊరేగింపు

పెద్ద దేవుడు ఊరేగింపు నిర్వహిస్తున్న నాగేర పెందుర్ వంశీయులు

ఇచ్చోడ(సిరికొండ), మే 23 : సిరికొండ మండలంలోని కోసు పటేల్‌గూడలో గురువారం నాగేర పెందుర్ వంశీయుల ఆధ్వర్యం లో ఘనంగా పెద్ద దేవుడి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమం లో కటోడ పెందుర్ ఆనంద్‌రావ్, కటోడ పెందుర్ జంగు, కటోడ పెందుర్ బండు, గ్రామ పటేల్ కుమ్రం రావుజీ, యాదవ్ రావ్, దేవరి జంగుబాపు, కోసేరావ్, పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

భైంసాటౌన్, మే, 23 : మండలంలోని మాటేగాంలో నల్లోల్ల లక్ష్మణ్ (30) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం లోకేశ్వరం మండలం బిలోలి గ్రామానికి చెందిన లక్ష్మణ్ మూడు నెలల నుంచి మండలంలోని మాటేగాంలో ఉంటున్నాడు. కొన్ని నెలల నుంచి మద్యానికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో బుధవారం మద్యం సేవించి భార్యతో గొడవ పడి ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. గురువారం మాటేగాం శివారులో తుమ్మచెట్టుకు ఉరేసుకున్నాడని స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసు లకు సమాచారం అందించారు. భార్య భోజవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్రవాహనం చోరీ

ఇచ్చోడ, మే 23 : మండల కేంద్రంలోని ఓ పెంట్రోల్ బంక్‌లో బైక్ చోరీకి గురైంది. బజార్‌హత్నూర్ మండలానికి చెందిన ఉపాధ్యా యుడు అంగ శ్రీనివాస్‌కు చెందిన బైక్ వారం రోజుల క్రితం పెట్రోల్ బంక్‌లో ఉంచి తన ఊరికి వెళ్లాడు. గురువారం వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో సీసీ టీవీ కెమెరాలను పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు బైక్ చోరి అయినట్టు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

సిబ్బంది డబ్బులు అడిగితే చెప్పండి

భైంసా, మే, 23 : మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకరావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జరిగిన ఏసీబీ దాడిలో మున్సిపాలిటికి ఎలాంటి సంబంధం లేదని, మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్ సాగర్ వ్యక్తిగత విషయమన్నారు. అంతే గాకుండా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు శానిటేషన్ సిబ్బంది విధులకు రానివారి డబ్బులను సైతం కాజేశారని ఆయన అన్నారు. దీంతో శానిటేషన్ సిబ్బందిలో జవాన్‌గా పనిచేసే చారిని సైతం పక్కన పెట్టడం జరుగుతుందని, ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు.

ఘనంగా బుద్ధ పౌర్ణమి

ఇంద్రవెల్లి : బుద్ధ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బౌద్ధ ఉపాసకులు, దళితులు

బోథ్ : నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్ టౌన్, మే 23 : పట్టణంలోని సోఫినగర్ బుద్ద వీహార్ ట్రస్టులో గురువారం బుద్ధ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు బుద్ధునికి పూజలు చేశారు. బుద్ధుని మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటస్వామి, సంజీవ్ మధుకర్, రాణి , రేఖ, ప్రకాష్, పర మేశ్వర్, స్వరూప తదితరులు ఉన్నారు.

బోథ్‌లో..

బోథ్, మే 23 : సోనాలలో బౌద్ధ విహార్‌లో గురువారం అంబేద్కర్ సంఘం, బౌద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బౌద్ధ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచశీల పతాకావిష్కరణ చేసి, బుద్ధుని విగ్రహానికి పూలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో బౌద్ధ సొసైటీ మండల శాఖాధ్యక్షుడు అమృత్‌రావ్ , అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు భగత్ ప్రవీన్, ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్, బత్తుల రమేష్, మద్దేల మహేష్, సోమన్న, రాజారాం, రాహుల్ కిరణ్, స్వామి, గడప ప్రవీన్ పాల్గొన్నారు.

భీంపూర్‌లో..

భీంపూర్, మే 23 : మండలంలోని కరంజి(టి), అర్లి(టి) తదితర గ్రామాల్లో గురువారం బౌద్ధ పౌర్ణిమ సంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. పంచశీల సూత్రాలను వక్తలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బహుజనుల ఆధ్వర్యంలో..

ఇంద్రవెల్లి, మే 23 : మండలంలోని బౌద్ధ ఉపాసకులు, బహుజనులు, దళితుల ఆధ్వర్యంలో బుద్ధ పౌర్ణిమి, బుద్ధజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ప్రభుద్ధనగర్, బుద్ధనగర్, మిలింద్‌నగర్, భీంనగర్, సట్వాజీగూడలో బుద్ధుని చిత్రపటంతోపాటు అంబేద్కర్ చిత్రపటాలకు బౌద్ధ ఉపాసకులు, బహుజనులు, ఆయా పార్టీల మండల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోన్‌కాంబ్లే మనోహర్, దీలిప్‌మోరే, కామ్‌రాజ్ వాగ్మారే, మస్కే రాజ్‌వర్ధన్, కమ్రుబా, లక్ష్మణ్, గౌత్తమ్ సోమోరే, ఉత్తం, లహుదాస్, నాగోరావ్, ఆనంద్‌రావ్, పరత్‌వాగ్ దత్తా, వాహుల్‌కర్ శివాజీ, సూర్యవంశీ ఉత్తం, విజయ్, శుద్ధోధన్ పాల్గొన్నారు.

బోథ్ : నివాళులర్పిస్తున్న నాయకులు

భైంసా : గౌతమ బుద్ధుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నార్నూర్‌లో..

నార్నూర్, మే 23 : నార్నూర్, గాదిగూడలో కారి(కే), ఉమ్రి, తాడిహత్నూర్, గుండాల ఎస్సీగూడ, మేడిగూడ, బుద్ధగూడతో పాటు పలు దళితవాడల్లో దళితుల ఆధ్వర్యంలో గౌతమబుద్ధుని ప్రతిమలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దూత్‌రాజ్, రామ్‌కిషన్, అభిమన్యు, మాజీ సర్పంచ్ కనక సేవంతబాయి, విశ్వజిత్, విద్వాన్, సురేశ్‌కాంబ్లే, జ్ఞానోబా, అశోక్ దళితులు పాల్గొన్నారు.

భైంసాటౌన్‌లో..

భైంసాటౌన్, మే, 23 : మండలంలోని వానల్‌పాడ్, పెండ్‌పెల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసన్నజిత్ హెమ్లె, రాంకుమార్, ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, మే, 23 : పట్టణంలో బుద్ధవిహార్ కమిటీ రాహుల్ నగర్‌లో బుద్ధ పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని బుద్ధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఇందులో గాలి రాజు, దేవేంధర్, గోపాల్, జాడే గంగాధర్, దీపక్, బబ్లు, నారాయణ, సోమాజీ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు యూనిఫాం అందించాలి

నిర్మల్ అర్బన్, మే 23 : పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి విద్యార్థులకు యూనిఫాం అందించాలని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మామడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను కుట్టేందుకు వచ్చిన వస్త్రాన్ని మహిళా సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికా రులు తదితరులున్నారు.

నిర్మల్‌లో రోడ్డు ప్రమాదం

నిర్మల్ అర్బన్, మే 23 : నిర్మల్ పట్టణంలోని బస్‌డిపో వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలైనట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బస్‌డీపో వద్ద బైక్‌పై వేగంగా వచ్చి యూటర్న్ తీసుకు టుంన్న కారును బలంగా డీకొనడంతో బైక్‌పై ఉన్న యువకునికి తీవ్రగాయాలైనాయి. వెంటనే స్థానికులు యువకున్ని ఆసుపత్రికి తర లించారు.ఇరు వాహనాలు కొద్దిగా దెబ్బతిన్నాయని పెను ప్రమాదం తప్పినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సోన్, మే 23 : పట్టణంలోని మంజులాపూర్ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల వద్ద నుంచి నగదు రూ. 17,200 స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వివరించారు.

అధిక ఫీజు వసూలుపై చర్యలు తీసుకోవాలి

వినతి పత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

నిర్మల్ టౌన్, మే 23 : ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పలు కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్య సంవత్సరం మొదలు కాకముందే విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నటు వంటి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నిర్మల్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యశాఖ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పలు కార్పొ రేట్ పాఠశాలలో విద్య సంవత్సరం మొదలు కాకముందే విచ్చల విడిగా పుస్తకాలు అమ్మడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కన్వీనర్ కైరి శశి మాట్లాడుతూ అడ్మిషన్ ఫీ పేరిట 70% ఫీజును ముందే చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్, కన్వీనర్ శివకుమార్ మారుతీ, లక్ష్మన్, విజ్ఞాన్, సన్నీ, శశాంక్ పాల్గొన్నారు.